


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

29 బుధవారం జులై 2026 పేజీలు: 3

## నీటి సంరక్షణను ఉద్యమంలా చేపట్టాలి, సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**కోదాడ – జులై 28, (సత్యనిష్ట),** నీటి సంరక్షణను ప్రజలందరూ ఉద్యమం లా చేపట్టాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో శ్రీ శక్తి భవనం నందు రూఫ్, టాప్ గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి సంరక్షణ కొరకు వి. బి. జి రాం జీ పథకం ద్వారా చేపడుతున్న ఇంకుడు గుంతలను ప్రతి ఇంటిలో నిర్మించు కోవాలని, స్లాబ్ ఇంటి భవనం పైనుండి వచ్చే వర్షపు నీటిని సంరక్షించేందుకు రూఫ్ టాప్ గుంతలను నిర్మించాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటు, అత్యవసరమని తెలిపారు. పంట కుంటలు, బోర్వెల్ రీఛార్జ్ గుంతలు, అందరూ తప్పక ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో చెన్న కేశవపురం గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్, నడిగూడెం ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఏపీఓ శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ సతీష్, ఈసీ శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంట్, అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, సిఓ కృష్ణ మహిళా సమాఖ్య మండల అకౌంటెంట్ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, సీతారాం రెడ్డి, సులోచన, జూనియర్ అసిస్టెంట్ వంశీ, కరివిరాల మాజీ సర్పంచ్ పాతకోట నాగేశ్వరరావు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా సుఖేందర్ రెడ్డి,గుత్తా అమిత్ రెడ్డిలకు ర్యాలీ నగరంలో ఘన స్వాగతం

**నలగొండ –జులై 28( సత్య నిష్ట):** అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రం, ర్యాలీ నగరంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి గౌరవ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, గుత్తా అమిత్ రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు శ్రీను యాదవ్ నాగనబోయిన, కరుణాకర్ వంగూరు, శేఖర్ నల్లబోతుల, రవీందర్ గడ్డంపల్లి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతించారు.తెలంగాణ అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్ర, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతికి ప్రవాసుల సహకారం వంటి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అతిథులు అభినందిస్తూ, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ




కార్యక్రమంలో ప్రవాస భారతీయిలు , అసోసియేషన్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు

- **రైతు నేస్తం కార్యక్రమం, స్పష్టమైన అవగాహన**



**కోదాడ – జులై 28, (సత్యనిష్ట),** వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం, హైదరాబాదు నుంచి ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల్లోని మండలాల రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో రైతు నేస్తం 100, వ ఎపిసోడ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని సులభంగా, లాభ సాటిగా మార్చేందుకు సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఉద్యానవన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల అధిక లాభాలు వస్తాయని వివ రించారు. నేల స్వభావం, నీటి లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యం, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేయాలన్నారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాలు పాటించాలని పేర్కొన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడరాదని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రపంచ సమాచారాన్ని మొత్తం రైతు ముంగిట్లో ఉంచుతున్నా మన్నారు. మున్ముందు రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతుల్లో పంటలకు సంబంధించి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులంతా తప్పనిసరి ప్రతి రోజు రైతుల మధ్య ఉండాలని చెప్పారు. మంత్రితో నేరుగా ఆయా మండలాల నుంచి రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన పలువురు రైతులు మాట్లాడు తూ, వారు అవలంబించిన పంట మార్పిడి విధానాలు, పొందిన లబ్ధి వివరాలు పంచుకున్నారు. ఆదర్శ రైతు రామాపురం గ్రామ నివాసి మారిశెట్టి నరసింహారావు ను సన్మానించారు. జిల్లా లోని నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ సంబంధ అనేక అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితు లను బట్టి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఉత్తమ రైతులు, వ్యవసాయ అధికారు లను అభినందించి, వారికి జ్ఞాపికలను, అదే విధంగా రైతులకు విత్తనాల ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి, తహసిల్దారు మంగ, ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎడిఎ జ్ఞానేశ్వరి, ప్రశాంతి, ఎంఏఓ జీ మల్సూర్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం రెవిన్యూ పరిధిలోని, 190, అక్రమ మట్టి తవ్వకాలు




**కోదాడ – జులై 28, (సత్యనిష్ట):** నడిగూడెం మండలం, రామా పురం రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 190 నుండి అక్రమంగా భారీ యంత్రాలతో మట్టి రవాణా చేస్తున్న మట్టి మాఫియా కొద్దీ రోజుల క్రితం స్థానిక రైతులు అడ్డుకున్నట్టు సమాచారం, సత్యాన్నిష్ట దినపత్రిక (ప్రింట్ మీడియా) సేకరించిన సమా చారం మేరకు అడ్డుకున్న రెవిన్యూ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారని. నేడు అదే ప్రాంతంలో యదేచ్చగా అక్రమ మట్టి రవాణా. రాత్రి , పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న , మైనింగ్ శాఖ అధికారులు, ప్రభుత్వ భూముల నుండి ప్రైవేట్ వెంచర్లకు భారీ యంత్రాలతో అక్రమంగా మట్టి తరలిస్తున్న అధికారులకు పట్టింపు లేదు. నెల రోజుల క్రితం ఇదే ప్రాంతంలో అక్రమ మట్టి రవాణా చేస్తున్న విషయం తెలుసుకొని అడ్డుకునే ప్రయత్నం చేసిన జిపిఓపై ప్రొక్లీనర్ తో దాడి. సంబంధిత అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సీఎం పాత ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలి

- బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



నల్లగొండ/ హైదరాబాద్- జూలై 28( సత్యనిష్ఠ ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం 8,000 కోట్ల ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వదిలి వెళ్లిందని, వాటిపై విజిలెన్స్ నివేదిక తెప్పించుకుంటామని చెప్పడం బాధాకరమని బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.ఒక ముఖ్యమంత్రిగా గత ప్రభుత్వాల కాలంలో ఉన్న పన్నులు, బకాయిలను ప్రభుత్వం వసూలు చేస్తుంది. అలాగే రాష్ట్రానికి చెల్లించాల్సిన బాధ్యతలైన ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.పాత ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా వాటిని ఎగ్గొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. విజిలెన్స్ పేరుతో విద్యార్థులను మరింత ఇబ్బందులకు గురిచేయకుండా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించి, పాత బకాయిలను చెల్లించిన అనంతరం ఇతర అంశాలపై నిర్ణయాలు తీసుకోవాలని బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ కోరారు.

# అమెరికా దుశ్చర్యలను వ్యతిరేకిద్దాం..

- క్యూబాకు సంఘీభావంగా నిలబడుదాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్

**ఆలేరు- జూలై 28 (సత్యనిష్ఠ)** అమెరికా సామ్రాజ్యవాద దుశ్చర్యలను ఎండగట్టాలని, ఆర్థిక ఆంక్షలతో అల్లకల్లోలం సృష్టిస్తున్న క్యూబా దేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ అండగా నిలబడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున ఆలేరులోని స్థానిక టిఎన్జీవోస్ భవనంలో 'ఆలేరు అధ్యయన వేదిక' ఆధ్వర్యంలో మొరిగాడి రమేష్ అధ్యక్షతన "అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిద్దాం - క్యూబాకు అండగా నిలబడుదాం" అనే అంశంపై ముఖ్యమైన సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా



క్యూబాపై అమెరికా విధిస్తున్న అక్రమ ఆర్థిక, వాణిజ్య ఆంక్షలు ఆ దేశ పురోగతిని దెబ్బతీస్తున్నాయని, అమెరికా తన అహంకార విధానాలతో చిన్న దేశాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మగౌరవంతో, సోషలిస్ట్ ఆదర్శాలతో నిలబడిన క్యూబా పోరాటం ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. ఈ సెమినార్‌లో పాల్గొన్న సిపిఐ(యం ఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్దన్, CPI జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం , రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లెపు ఆడివయ్య మాట్లాడుతూ అమెరికా చేస్తున్న ఆధిపత్య రాజకీయాలను ప్రతి ఒక్కరూ నిరసించాలని, క్యూబా ప్రజలకు మన ప్రతిఘటన ద్వారా సంపూర్ణ మద్దతు తెలపాలని క్యూబాకు సంఘీభావంగా నిధి సేకరించి అండగా నిలబడాలని వారు కోరారు. ఈ సెమినార్ లో సి పి యం సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పౌల్, పాల్గొన్నారు. మండల నాయకులు సుధగాని సత్య రాజయ్య,బొమ్మకంటి లక్ష్మి నారాయణ, నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,సంగీ రాజు,మిట్ట శంకరయ్య,చాడబోయిన యాదగిరి,మద్దేబోయిన ఉప్పలయ్య,సిఐటియు నాయకులు బైరపాక అశోక్,బలవంతుల శ్రీకాంత్, భవన నిర్మాణ కార్మిక సంఘం పుట్టల రత్నం,కటుకం సుదర్శన్,చిలుకు యాదగిరి,అంగిడి, నగేష్,పొన్నగాని లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## అలుగుబెల్లి వెంకట్ రెడ్డి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ-జూలై 28( సత్యనిష్ఠ):** నల్గొండ పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన మాజీ సర్పంచ్ అలుగుబెల్లి వెంకట్ రెడ్డి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.మాజీ కౌన్సిలర్ అలుగుబెల్లి వనజాతకు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, దివంగత వెంకట్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## పేద విద్యార్థుల విద్యకు బాసట స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్



కోదాడ – జులై 28, (సత్యనిష్ఠ), స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడలో పుస్తక దానం, మహాదానం కార్యక్ర మాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ యువ నాయకుడు చల్లా అశోక్ పుట్టిన రోజు సందర్భంగా పేద విద్యార్థు ల చదువుకు ఆసరాగా నిలి చేందుకు ఉచితంగా పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ముఖ్య సలహాదారు పైడిమర్రి సత్యబాబు మాట్లాడు తూ విద్యాదానమే నిజమైన సమాజ సేవ అని పేర్కొన్నారు. చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేసేలా ట్రస్ట్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని అభి నందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు వెంపటి వెంకట రమణ, ప్రవీణ రాజశేఖర్, శంకరరావు, హనుమంతరావు, సతీష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విషాద సమయంలోనూ మానవతా దృక్పథం...

**429వ నేత్రదానం**

**నల్లగొండ-జులై 28 (సత్యనిష్ఠ)** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన చెందిన ఇదుకుళ్ల మణెమ్మ గారు (75) మంగళవారం మరణించారు. ఈ విషాద సమయంలో వీరి కుమారులు నరసింహ, శ్రీనివాస్, కృష్ణమూర్తి, మధు మరియు కోడళ్ళు లక్ష్మీ, శ్రీదేవి, ప్రసన్న, స్వాతి మరియు మనవళ్ళు, మనవరాళ్లు, ఇతర కుటుంబ సభ్యులును కలిసి నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మానవతా దృక్పథంతో స్పందించిన వీరి సమ్మతితో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ - ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల ఆధ్వర్యంలో, టెక్నీషియన్ బచ్చలకూర జానీ ఈరోజు ఉదయం 10.30 గంటలకు నేత్రసేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోముల మాట్లాడుతూ, "ఒక మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తుతుంది. అలాంటి సమయంలో కూడా మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ ప్రియమైన వారి కంటిపొరలను దానం చేయడం ద్వారా ఇద్దరు కార్నియల్ అంధులకు వెలుగునిచ్చే మహోన్నత నిర్ణయం తీసుకున్న ఈ కుటుంబ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారు"



అని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా మానవత్వాన్ని చాటిన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతితో పాటు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము" అని ఐ డొనేషన్ ట్రస్ట్ సభ్యులు ఏచూరి శైలజ భాస్కర్ పేర్కొన్నారు. ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హరనాథ్ కడిమి మాట్లాడుతూ, "ప్రజలు ఇటువంటి మానవతా కార్యక్రమాలకు ముందుకు రావాలని, తమ ప్రాంతాలలో మరణించిన వారి కుటుంబాలకు నేత్రదానం గురించి అవగాహన కల్పించే ప్రతి స్వచ్ఛంద సేవకుడు సమాజానికి నిజమైన సేవకుడిగా నిలుస్తారని" తెలిపారు. ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డా. పుల్లారావు మాట్లాడుతూ, "మరణానంతర నేత్రదానం, బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు మరియు ఇతర వివరాల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ - ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ చిరునోములను 9948143299 నంబరులో సంప్రదించవచ్చని" తెలిపారు. ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు డా. కె. సురేష్ కుమార్ కొండోజు మాట్లాడుతూ, "ప్రాజెక్ట్ డొనేషన్ డొనేట్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు 429 నేత్రదానాల ద్వారా 858 కార్నియాలు సేకరించడం నల్గొండ జిల్లాకు గర్వకారణం. ఇది ప్రజల విశ్వాసం, స్వచ్ఛంద సేవకుల అంకితభావం మరియు దాత కుటుంబాల మానవతా దృక్పథానికి నిదర్శనం.భవిష్యత్తులో మరింత మంది నేత్రదానానికి ముందుకు వచ్చి ఈ మహోన్నత సేవలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను నకిరేకల్ మీదుగా కొనసాగించాలి

- **సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**

**నల్లగొండ-జులై 28 (సత్యనిష్ఠ)**

శంషాబాద్ ఫ్యూచర్ సిటీ, నాటసింగారం, చౌటుప్పల్, చిట్యాల,నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట,కోదాడ జగ్గయ్య పేట మీదుగా అమరావతి వరకు బుల్లెట్ ట్రైన్ ఎలైన్ మెంట్ చేసి మార్చడాన్ని నిరసిస్తూ సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏవిఎం కాలేజీ లో డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య వక్తలుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి కే. ధర్మార్జున్, సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. దేవిడ్ కుమార్ మాట్లాడుతూ చిట్యాల, నార్కట్ పల్లి, నకిరేకల్ పట్టణాలు జాతీయ రహదారి--65పై ఉన్న ప్రధాన వాణిజ్య కేంద్రాలని , తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల



మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా మరియు పారిశ్రామిక సంస్థలతో ఈ ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌లో చిట్యాల,నార్కట్ పల్లి, నకిరేకల్ చేర్చినప్పటికీ, ప్రస్తుతం పరిశీలిస్తున్న మూడో అలైన్‌మెంట్‌లో ఈ ప్రాంతాలను తొలగించడం ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. నకిరేకల్ నుండి సూర్యాపేట మీదుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు. నకిరేకల్ కి బుల్లెట్ ట్రైన్ రావాలని డిమాండ్స్ చేశారు. గత ఐదు దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం చిరకాలంగా నకిరేకల్ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధించేంతవరకు దశల వారిగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, ట్రస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కందాల పాపి రెడ్డి,సిపిఎం పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు నాగేశ్వరావు,నాయకులు యానాల లింగారెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి వీరాస్వామి, బి ఎం ఎస్ జిల్లా కన్వీనర్ కాశీరం, బీసీపీ జిల్లా కార్యదర్శి బొల్లికొండ లింగయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా కోశాధికారి గజ్జి రవి, పుట్ట సత్తయ్య, కొత్తపల్లి ప్రభాకర్ మహాజన సేన రాష్ట్ర అధ్యక్షులు, నకిరేకంటి నిరంజన్, మామిడోజు వెంకటేశ్వర్లు, కారింగుల యాదగిరి, ట్రాస్మా పట్టణ అధ్యక్షులు ఎర్ర షాంబులింగారెడ్డి, పిట్టల అనిల్, సుంచు బిక్షం, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జైలు భరో జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య**

**నల్గొండ-జులై 28( సత్యనిష్ఠ):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరుగు జైల్ భరోను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు మంగళవారం నల్లగొండ పట్టణంలో చర్లపల్లి బొర్రాయి దగ్గర సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరుగు జైల్ భరో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు ఎందరో పోరాటాల యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగించిన కిట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాటాలకు సిద్ధమవుతా ఉన్నారని ఆయన అన్నారు. కిట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్నికాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు



10న జైల్ బరో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీన్ని ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజుల్లో పని కల్పించాలని ఈ పథకాన్ని వచ్చిందని అన్నారు. ఈ పథకాన్ని ఏటా 26 లక్షల కోట్ల పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్రం బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుని తొలగించి విబిజి రాంజీ గా మార్పు చేయడం కాక రాష్ట్ర వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడం ఘోరమని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేరు మారిస్తేనో జీవితాలు మారుతాయి కూలీలు పెరుగుతాయి అంటే ఇది పచ్చి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కష్టజీవులని మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకి కొట్లాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చడం, రైతులకి కనీస మద్దతు ధర లేకుండా చేయడం గోరమైన చర్యఅని అన్నారు. ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు కష్టజీవులు రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంజి రాజేష్, జేరిపోతుల సైదులు, రామలింగం వెంకటయ్య శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గురుపూర్ణిమ సందర్భంగా రామగిరి సాయిబాబా ఆలయంలో పూజలు




**నల్గొండ-జులై 28( సత్యనిష్ఠ):** నల్గొండ పట్టణంలోని రామగిరి శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆషాఢ శుద్ధ పూర్ణిమ (గురుపూర్ణిమ) సందర్భంగా జూలై 29, బుధవారం రోజున వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఉదయం 5.00 గంటలకు కాకడ హారతి, 6.00 గంటలకు పంచామృతాభిషేకం, పాలాభిషేకం, ఉదయం 8.00 గంటలకు శ్రీ సాయిబాబాకు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. అనంతరం ఉదయం 10.00 గంటలకు గురుపూర్ణిమ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారు. రాత్రి 9.00 గంటలకు షెజ్ హారతితో కార్యక్రమాలు ముగియనున్నాయి. ఈ పవిత్ర కార్యక్ర మాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ షిర్డీ సాయిబాబా ఆశీస్సులు పొందా లని ఆలయ చైర్మన్ ఏనుగుల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ మందడి మధుసూదన్ రెడ్డి, ప్రధాన పూజారి శనగల మురళీధర శర్మ, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణతో పాటు ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.